జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



రంగారెడ్డి | గురువారం 16 జూలై 2026 | సంపుటి : 14 | సంచిక : 285 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# మరో పదిరోజులు పెంపు

- ఆగస్టు 3 వరకు కొనసాగనున్న బీఎల్ఓ ఇంటింటి సర్వే
- అక్టోబర్ 12న ఓటర్ల తుది జాబితా ప్రచురణ
- సవరించిన తేదీలను ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం
- కొత్త షెడ్యూల్ వివరాలను అధికారులందరికీ తక్షణమే చేరవేయాలి

న్యూఢిల్లీ: తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్చింది. అక్టోబర్ 1, 2026 నాటికి అర్హత సాధించిన ఓటర్ల నమోదు, జాబితా సవరణకు సంబంధించి కొత్త తేదీలను ఖరారు చేస్తూ జూలై 15న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి (సీఈవో) కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సందీప్ కుమార్ అధికారిక లేఖ రాశారు. పాత షెడ్యూల్ ప్రకారం బీఎల్ఓలు జూలై 24 వరకు ఇంటింటి సర్వే చేయాల్సి ఉండగా ప్రస్తుతం కొత్త షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 3 వరకు చేయనున్నారు. రాష్ట్ర సీఈవో జూలై 15న పంపిన విజ్ఞప్తి మేరకు, అంతకుముందు మే 14న ఇచ్చిన పాత షెడ్యూల్‌ను సవరిస్తున్నట్లు ఈసీఐ స్పష్టం చేసింది. మార్పు చేసిన కొత్త షెడ్యూల్ వివరాలను సంబంధిత అధికారులందరికీ తక్షణమే చేరవేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ప్రజలకు తెలిసేలా అన్ని ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించింది. అదేవిధంగా రాజకీయ పార్టీలకు సైతం సవరించిన తేదీల సమాచారాన్ని లిఖితపూర్వకంగా అందజేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవోను ఆదేశించింది.

**ఢిల్లీ, పంజాబ్, కర్ణాటకల్లోనూ..**

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, కర్ణాటకల్లో కొనసాగుతున్న 'సర్'ప్రక్రియ గడువును సైతం పొడిగిస్తున్నట్లు ఎన్నికల కమిషన్(ఈసీ) బుధవారం తెలిపింది.



# సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



**బోయిన్ పల్లి, జులై 15.(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని ట్రాఫిక్ తిరుమల్‌గిరి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు హెచ్చరించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాలు, ట్రాఫిక్--1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం బోయిన్‌పల్లిలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ జి. శంకర్ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి నిర్లక్ష్య చర్యలే అధిక శాతం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు.

# అన్యాయంగా భూములు లాకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు



- రైతుల పక్షాన న్యాయపోరాటం చేస్తాం
- బహదూర్ గూడ రైతులకు వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి
- బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి
- బహదూర్ గూడలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతు పలికిన కార్తీక్ రెడ్డి

# హనీట్రాప్--నకిలీ పోలీసుల కిడ్నాప్ కేసు ఛేదన.. ఐదుగురు అరెస్టు

రూ.18 లక్షల వసూళ్లు, బంగారం, నగదు దోపిడీ.. హర్యానా, చండీగఢ్‌లో అంతర్రాష్ట్ర ఆపరేషన్ నిర్వహించిన అల్వాల్ పోలీసులు



# దుర్గం చెరువు మురుగునీటి ప్రవాహాన్ని అరికట్టేందుకు తక్షణ చర్యలు

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సీఎం సి, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ డ ఎస్ బి ఉన్నతాధికారులతో కలిసి దుర్గం చెరువు ఎస్టీపీ, ఇంటర్‌సెప్షన్ అండ్ డైవర్షన్ వ్యవస్థను పరిశీలించి,చెరువులోకి చేరుతున్న మురుగునీటి ప్రవాహాలను సమీక్షించారు. పరిశీలన సందర్భంగా ప్రస్తుతం అమల్లో ఉన్న మురుగునీటి మళ్లింపు ఏర్పాట్లను సమీక్షించిన కమిషనర్, దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులోకి మురుగునీటిని తీసుకువస్తున్న వెంట్లను రేపటిలోగా మూసివేయాలని, సోమవారం నాటికి మురుగునీటి ప్రవాహాన్ని ఇ-ఎస్టీపీకి మళ్లించాలని ఆదేశించారు. అండ్డ డైవర్షన్ నిర్మాణం వద్ద సోమవారం నాటికి ఏరేటర్లను ఏర్పాటు చేయాలని రహేజా సంస్థకు సూచించారు. ఎస్ ఎన్ డి పి బాక్స్ డ్రెయిన్ పనుల సమయంలో ప్రభావితమైన సీవర్ లైన్‌ను పునరుద్ధరించాలని, భవిష్యత్తులో మురుగునీరు చెరువులోకి చేరకుండా శాశ్వత మళ్లింపు పైప్‌లైన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టీ-హబ్/ టి జి ఐ ఐ సి లేఅవుట్ ప్రాంతం నుంచి వస్తున్న మురుగునీటి ప్రవాహాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్డ ఎస్ బి అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**బోయిన్ పల్లి, జులై 15.(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని ట్రాఫిక్ తిరుమల్‌గిరి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు హెచ్చరించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాలు, ట్రాఫిక్--1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం బోయిన్‌పల్లిలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ జి. శంకర్ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి నిర్లక్ష్య చర్యలే అధిక శాతం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, లేన్ క్రమశిక్షణ పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను






గణనీయంగా తగ్గించవచ్చని ఆయన వివరించారు. చట్టబద్ధమైన వయస్సు పూర్తి కాకుండా, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటారు వాహనాలు నడపడం నేరమని, అలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులపై కూడా మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ రహదారి భద్రతకు రాయబారులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజనా జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ వసుధ, ఈవెంట్స్ కో-ఆర్డినేటర్ ఎస్తేర్, జనరల్ మేనేజర్ ఎం. శ్రీకాంత్, సీఎస్ఓ అయూబ్ ఖాన్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ సెల్వరాజ్, అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ భద్రతపై నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి విద్యార్థులు విశేష స్పందన చూపగా, రహదారి భద్రత కోసం ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న చర్యలను అభినందించారు.

# ప్రేమ వ్యవహారం? హైదరాబాదులో వరంగల్ యువకుడి హత్య!!



**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** ప్రేమ వ్యవహారం నేపథ్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లికి చెందిన భాస్కర్ (32) అనే యువకుడు హైదరాబాద్‌లోని ఒక హాస్టల్‌లో దారుణ హత్యకు గురయ్యాడు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా భాస్కర్‌కు తన స్వగ్రామానికి చెందిన ఒక యువతితో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. విషయం తెలిసిన యువతి కుటుంబ సభ్యులు ఆమెకు వేరే యువకుడితో వివాహం జరిపించారు. పెళ్లయిన తర్వాత కూడా భాస్కర్‌తో ప్రేమ వ్యవహారం కొనసాగుతోందనే అనుమానంతో యువతి భర్త వేధింపులకు గురిచేసినట్లు, ఈ కుటుంబ విభేదాల నేపథ్యంలోనే హత్య జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యా వ్యవస్థ వైఫల్యాలపై కాంగ్రెస్ 'ఛాత్రో కి గూంజ్'

## .రాహుల్ గాంధీ పిలుపుతో బోయిన్‌పల్లిలో విద్యార్థుల తరపున గళం



**బోయిన్ పల్లి,జూలై 15.(ప్రజా జ్యోతి):** దేశంలోని విద్యా వ్యవస్థలో నెలకొన్న లోపాలు, నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వైఫల్యాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో 'ఛాత్రో కి గూంజ్' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలోని విద్యా వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోందని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ జాన్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీ డ్రైనేజ్ సమస్య పై పర్యటన



**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** డ్రైనేజ్,నాలా సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. బుధవారం కొండాపూర్ డివిజన్, ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీ లో నాలా మళ్ళించడం వలన డ్రైనేజ్ నీళు ్ళ రోజు వాడుకునే బోర్ వాటర్ లో కలిసి కలుషితమై చిన్న పిల్లలకు. పెద్దలకు జ్వరాలు,చర్మ వ్యాధులు వస్తున్నాయని అలాగే ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ వద్ద నుండి వచ్చే నాలా కూడా చిన్నదిగా ఉండటం, పూడికతీతలు తీయకపోవడం వలన ఎక్కువ డ్రైనేజ్ లేదా ఎక్కువ నీరు వచ్చిన మరియు చిన్న వర్షానికి కూడా నాలా పొంగి కాలనీలోని రోడ్ల పైకి వచ్చి ఇళ్లలోకి డ్రైనేజ్ వాటర్ చేరుతూ ప్రజలు సరిగా తిరిగే పరిస్తితి లేదని స్థానిక ప్రజలు తెలియజేయగా వెళ్లి పరిశీలించిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హఫీజ్పేట్ రైల్వే స్టేషన్ వద్ద కూకట్ పల్లి వైపుగా వెళ్ళే నాలా ను ప్రేమ్ నగర్ వైపుగా మళ్ళించడం వలన ఈ నాలా మార్గంలో డ్రైనేజ్ పోవడానికి సరైన మార్గం లేకపోవడంతో డ్రైనేజ్ నీళ్ళు నిలబడిపోయి రోజు వాడుకునే బోరెవెల్ లో కలుషితమై అందరూ జ్వరాలు,చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని,అలాగే ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ వద్ద నుండి వచ్చే నాలా కూడా చిన్నదిగా ఉండటం,పూడికతీతలు తీయకపోవడం వలన ఎక్కువ డ్రైనేజ్ లేదా ఎక్కువ నీరు వచ్చిన మరియు చిన్న వర్షానికి కూడా నాలా పొంగి కాలనీలోని రోడ్ల పైకి వచ్చి ఇళ్లలోకి డ్రైనేజ్ వాటర్ చేరుతూ ప్రజలు సరిగా తిరిగే పరిస్తితి లేదని ఈ సమస్యలను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి,అలాగే సంబంధిత అధికారులతో దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడి ఈ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించే దిశగా కృషి చేద్దామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో రాజు,రామిరెడ్డి, శంకర్,శ్రీకాంత్, కుమార్,రహమతుల్లా, బాలాజీ,విజయ్, పరమేశ్వర్,నాగమ్మ, పార్వతి,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా అవుతున్న ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోండి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

కుత్బుల్లాపూర్ మండలం పరిధిలోని జగద్గిరిగుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెంబర్ 348 బై వన్ లోని భూమిని స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా గాజులరామారంలోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూములు ఆర్టీసీ కోసం, పోలీస్ అకాడమీ కోసం కేటాయించామని చెబుతున్నప్పటికీ కబ్జాదారులు లక్షలాది రూపాయలకు పేద ప్రజలకు అమ్మడం వల్ల ప్రజలు మోసపోతున్నారని వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకొని పేద ప్రజలు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. పేట్ బషీర్బాగ్ సర్వే నెంబర్ 5 లో జరుగుతున్నటువంటి ఆక్రమణలపై కూడా స్పందించాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు గుడిసెలు వేసి పంచితే ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు కూల్చివేసి లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నటువంటి



పంచదారులను మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు మోసపోతున్నారని రానున్న రోజుల్లో ఇండ్లు లేనటువంటి ఇండ్ల స్థలాలు లేనటువంటి ప్రజలను సమీకరించి రాష్ట్ర పార్టీ నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ నెలలో భూ పోరాటం నిర్వహిస్తామని మండల రెవెన్యూ అధికారి బైరెడ్డి రాజేష్ నీ కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్,కార్యవర్గ సభ్యులు నర్సింహా రెడ్డి, కనకయ్య, కృష్ణ,కార్తీక్ లు పాల్గొన్నారు.లి

# ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో 16వ ఇన్వెస్టిచర్ వేడుక



WELCOME DANCE BY THE STUDENTS

**హైదరాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి):** ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన 16వ ఇన్వెస్టిచర్(బాధ్యతల స్వీకారోత్సవం) వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 83 మంది విద్యార్థి మండలి సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజర్ జనరల్(రిటైర్డ్) ఎస్.కె.మాథూర్, విశిష్ట అతిథిగా అల్కా మాథూర్ హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మణికొండ, కరస్పాండెంట్ కె.ప్రభాకర్, డీన్ రామాంజుల, ప్రిన్సిపాల్ రేఖారావు అతిథులను స్వాగతించారు. విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎస్.కె.మాథూర్ సూచించగా, ప్రత్యేక ప్రతిభను గుర్తించి నిరంతరం నేర్చుకోవాలని ప్రార్థన మణికొండ తెలిపారు. కలల సాధనకు కృషి అవసరమని రామాంజుల, విజయానికి ఏకాగ్రత, పట్టుదల ముఖ్యమని రేఖారావు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు ప్రదానం చేసి ప్రమాణ స్వీకారం నిర్వహించగా, హెడ్ బాయ్, హెడ్ గర్ల్ బాధ్యతాయుతంగా సేవ చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో అపూర్వ జనసందోహం మధ్య బండి రమేష్ జన్మదిన వేడుకలు

## కమ్మ సంఘం నాయకుల నుంచి విశిష్ట సన్మానం



**కూకట్ పల్లి, జూలై 15 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జన్మదిన వేడుకలు బుధవారం కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ లో అపూర్వ జనసందోహం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కమ్మ సంఘం నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలతో రమేష్ ని ఘనంగా సత్కరించారు. కార్యకర్తల జైకారాలు, శుభాకాంక్షలతో ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. జన్మదిన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా కమ్మ సంఘం నాయకులు బండి రమేష్ ని ఘనంగా సన్మానించారు. కమ్మ సమాజానికి చేస్తున్న సేవలు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాజ అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడుతూ శాలువా కప్పి, పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవలో బండి రమేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ, తనపై చూపుతున్న అపారమైన ప్రేమ, ఆదరణ, అభిమానానికి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదినాన్ని కేవలం సంబరంగా కాకుండా ప్రజా సేవకు మరింత అంకితమయ్యే సంకల్ప దినంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు కల్పించడం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం, కేక్ పంపిణీ, పేదలకు పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగి, ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ ప్రాంగణం వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఈ వేడుకలు బండి రమేష్ ప్రజాదరణకు, ఆయనపై కార్యకర్తలు, ప్రజల్లో ఉన్న అభిమానానికి నిదర్శనంగా నిలిచాయి.

# మిథిలా నగర్‌లో రూ.40 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కత్బుల్లాపూర్ జులై 15(ప్రజాజ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మిథిలా నగర్‌లో ఎంతోకాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్ల అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పనులను ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం (సీఎంసీ) నిధుల నుంచి రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో రోడ్ నెం.8 (వాటర్ ట్యాంక్ ఎదురుగా) మరియు రోడ్ నెం.14 (నారాయణ స్కూల్ ఎదురుగా) రోడ్ల అభివృద్ధి చేపట్టనున్నారు. ఈ నిధులు గౌరవ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సహకారంతో, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గార్ల ప్రత్యేక కృషి ఫలితంగా మంజూరైనట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం అధ్యక్షులు సిద్ధనొళ్ల సంజీవ్ రెడ్డి, బహదురుపల్లి అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, మిథిలా నగర్ కల్చరల్ అసోసియేషన్ (ఏం సి ఏ ) సభ్యులు కృష్ణా రెడ్డి, ప్రవీణ్ జడ్డూ, జనార్ధన్ రెడ్డి, శివాజీ, భీమేష్, ధనుంజయ్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, అలాగే విజయ్ రెడ్డి, బజ్జీ, నాగరాజు, సురేష్, సాత్విక్, విజయ్, వాలి, దిలీప్, తిరుమల, రాజశేఖర్, వెంకటేశ్వర్లు రెడ్డి, సందీప్, సతీష్, గోనా రెడ్డి, సంతోష్, సుబ్బు, సురేంద్ర, వెంకట్ రావు తదితరులు, ఆర్.కె. టౌన్‌షిప్, మిథిలా నగర్ మరియు శిల్పా లేఅవుట్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూసాపేట్ డివిజన్ పరిధిలో గల పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జలమండలి జనరల్ మేనేజర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, జూలై 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి జలమండలి జనరల్ మేనేజర్ హరి శంకర్ ని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పెండింగ్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా జనతా నగర్, భరత్ నగర్ కాలనీ లలో డ్రైనేజీ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన జలమండలి జనరల్ మేనేజర్ హరిశంకర్ సమస్యలున్న కాలనీలలో స్వయంగా పరిశీలించి స్వర్గతిన పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డి.జి.ఎం చంద్రశేఖర్ ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, అక్బర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# దుర్గం చెరువు మురుగునీటి ప్రవాహాన్ని అరికట్టేందుకు తక్షణ చర్యలు

## మున్సిపల్ కమిషనర్ సృజన ఐపిఎస్ ఆదేశాలు





**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సీఎం సి, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఉ ఎస్ బి ఉన్నతాధికారులతో కలిసి దుర్గం చెరువు ఎస్టీపీ, ఇంటర్‌సెప్షన్ అండ్ డైవర్షన్ వ్యవస్థను పరిశీలించి,చెరువులోకి చేరుతున్న మురుగునీటి ప్రవాహాలను సమీక్షించారు.పరిశీలన సందర్భంగా ప్రస్తుతం అమల్లో ఉన్న మురుగునీటి మళ్లింపు ఏర్పాట్లను సమీక్షించిన కమిషనర్, దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చెరువులోకి మురుగునీటిని తీసుకువస్తున్న వెంట్లను రేపటిలోగా మూసివేయాలని, సోమవారం నాటికి మురుగునీటి ప్రవాహాన్ని ఇఎస్టీపీకి మళ్లించాలని ఆదేశించారు. అండ్ఉ డైవర్షన్ నిర్మాణం వద్ద సోమవారం నాటికి ఏరేటర్లను ఏర్పాటు చేయాలని రహేజా సంస్థకు సూచించారు. ఎస్ ఎన్ డి పి బాక్స్ డ్రెయిన్ పనుల సమయంలో ప్రభావితమైన సీవర్ లైన్‌ను పునరుద్ధరించాలని, భవిష్యత్తులో మురుగునీరు చెరువులోకి చేరకుండా శాశ్వత మళ్లింపు పైప్‌లైన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.టీ-హబ్/ టి జి ఐ ఐ సి లేఅవుట్ ప్రాంతం నుంచి వస్తున్న మురుగునీటి ప్రవాహాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ఉ ఎస్ బి అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఆదేశాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్,సోమవారం మరోసారి దుర్గం చెరువును సందర్శించి పనుల పురోగతి, తీసుకున్న చర్యలను స్వయంగా సమీక్షిస్తానని ఆమె తెలిపారు.

# ఎస్ఐఆర్‌పై ఓటర్లకు అవగాహన కల్పించాలి

**గడువు పొడిగింపు శుభపరిణామం :** జంపన ప్రతాప్ బోయిన్ పల్లి, జూలై 15.(ప్రజా




జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ వార్డుల్లో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా వివిధ బస్తీల్లో బీఎల్‌వోలు, స్థానిక నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నారు. న్యూ బోయిన్‌పల్లి చిన్నతోకట్ట, నక్కల బస్తీ ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును ఈ నెల 24వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించడం శుభపరిణామమని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి స్థాయిలో, శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ విధానం కొంత గందరగోళంగా ఉండటంతో పలువురు ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన లేదని, అందువల్ల బీఎల్‌వోలు ప్రతి ఓటరికి స్పష్టంగా వివరించి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముఖేష్, లక్ష్మణ్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయంగా భూములు లాకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు

- రైతుల పక్షాన న్యాయపోరాటం చేస్తాం
- బహదూర్ గూడ రైతులకు వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి
- బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి
- బహదూర్ గూడలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతు పలికిన కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 15 (ప్రజా జ్యోతి)** అన్యాయంగా భూములు లాకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడలో రైతులు రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని చేస్తున్న పోరాట పనికి శంషాబాద్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి తో కలిసి బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి పోరాటానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బహదూర్గూడా లోని రైతులు తమ పొలాలను సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. 70 ఏళ్లుగా పట్టా భూములుగా ఉన్న రైతుల పట్టా భూములు ఇప్పుడు ప్రభుత్వ భూములు ఎలా మారాయి అన్నారు. షేత్వార్, పైసలు పట్టి, విలేజ్ మ్యాప్ అంతా రైతులకు అనుకూలంగా ఉండగా,రెవెన్యూ అధికారులు మాత్రం ఇవి ప్రభుత్వ భూములు అని చెప్పి రైతులను ఇబ్బంది పెట్టడమే కాకుండా ఇక్కడ బుల్లెట్ ట్రైన్, బస్ టర్మినల్ అలాంటి ప్రాజెక్టులు వస్తున్నాయని భూములను లాక్కుంటామని బెదిరిస్తున్నారన్నారు. ఎకరాకు 500 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పి భూములు లాక్కుంటామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. వెంటనే రైతులకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. మీకు మద్దతుగా మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రా రెడ్డిలను తీసుకువచ్చి మీకు భరోసా కల్పిస్తానన్నారు. రైతులు సమిష్టిగా పోరాటం చేయాలని ఎవరు బెదిరించిన ఉద్యమాన్ని ఆపకుండా కొనసాగించాలన్నారు. రైతులకు మద్దతుగా కోర్టులలో న్యాయపోరాటం చేస్తామన్నారు. రెండు సంవత్సరాలు మీరు భూములను కాపాడుకుంటే రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. అప్పుడు స్వయానా మీకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇంటికె తీసుకువచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరు అధైర్య పడద్దని అన్నారు.
ఈ కార్యక్రమంలో బహుదూర్ కూడ గ్రామానికి చెందిన రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్‌లో ఎస్ ఐ ఆర్ ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**కత్బుల్లాపూర్ జులై 15(ప్రజాజ్యోతి )** ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ చంద్రగిరి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు రషీద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఓటర్లతో మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఉద్దేశ్యం, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రాముఖ్యత, ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. అలాగే, ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు (బి ఏల్ ఓ లు), కాంగ్రెస్ పార్టీ మైనార్టీనాయకులు రషీద్ బేగ్, లాల్ మహమ్మద్,రాజేందర్ పటేల్, ఖదీర్, నవాబ్ , సుఖ్ దేవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, సతీష్, తదితరులతోపాటు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైశాలీనగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద 20 రోజుల పాటు ట్రాఫిక్ మళ్లింపు

## రోడ్డు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనుల నేపథ్యంలో జూలై 16 నుంచి ట్రాఫిక్ ఆంక్షలు

**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని వైశాలీనగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద రోడ్డు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో 2026 జూలై 16 నుంచి 20 రోజుల పాటు అండర్‌పాస్‌ను పూర్తిగా మూసివేస్తున్నట్లు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ తెలిపారు.వైశాలీనగర్ రైల్వే అండర్‌పాస్ ప్రస్తుతం ఇరుకుగా ఉండటంతో పాటు, భారీ వర్షాల సమయంలో నీరు నిలిచిపోయి వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు అండర్‌పాస్‌ను విస్తరించడం, సమర్థవంతమైన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం సంబంధిత సివిక్ అధికారులు పనులు చేపడుతున్నారు.ఈ పనుల నిర్వహణలో భాగంగా అండర్‌పాస్‌ను తాత్కాలికంగా మూసివేసి, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపు వివరాలు...

మై హోమ్ మంగళా నుంచి వైశాలీనగర్ అండర్‌పాస్ మీదుగా హఫీజ్‌పేట్ వెళ్లే వాహనాలు మై హోమ్ మంగళా టీ-జంక్షన్ వద్ద యూ-టర్న్ తీసుకుని రాఘవేంద్ర నగర్ కాలనీ జంక్షన్ హైటెన్షన్ రోడ్ ఆర్టీఏ కార్యాలయం కొండాపూర్ హఫీజ్‌పేట్ ఆర్‌ఓబీ మార్గంలో ప్రయాణించాలి. తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ వైపు నుంచి వైశాలీనగర్ అండర్‌పాస్‌కు వచ్చే వాహనాలు మై హోమ్ మంగళా టీ-జంక్షన్ రాఘవేంద్ర నగర్ కాలనీ హైటెన్షన్ రోడ్ ఆర్టీఏ కార్యాలయం కొండాపూర్ హఫీజ్‌పేట్ ఆర్‌ఓబీ/ఫ్లైఓవర్ మీదుగా హఫీజ్‌పేట్, ఆల్విన్ జంక్షన్ వైపు వెళ్లాలి. హఫీజ్‌పేట్, ఆర్టీసీ కాలనీ, మై హోమ్ జువెల్ ప్రాంతాల నుంచి మై హోమ్ మంగళా వైపు వెళ్లే వాహనాలు పైప్‌లైన్ రోడ్ -- హఫీజ్‌పేట్ ఆర్‌ఓబీ/ఫ్లైఓవర్ జెన్‌పాక్ట్ వద్ద ఎడమ మలుపు కొండాపూర్‌ఆల్విన్ రోడ్ -- ప్రభుత్వ పాఠశాల యూ-టర్న్ హఫీజ్‌పేట్ ఆర్‌ఓబీ ద్వారా ప్రయాణించాలి. వాసవి లేక్ సిటీ, హఫీజ్‌పేట్ లేక్ ప్రాంతాల నుంచి మై హోమ్ మంగళా, రాఘవేంద్ర నగర్ వైపు వెళ్లే వాహనాలు స్పైర్ వన్ అపార్ట్‌మెంట్స్ యూ-టర్న్ హఫీజ్‌పేట్ ఆర్‌ఓబీ జెన్‌పాక్ట్ వద్ద ఎడమ మలుపు కొండాపూర్‌ఆల్విన్ రోడ్ ప్రభుత్వ పాఠశాల యూ-టర్న్ హఫీజ్‌పేట్ ఆర్‌ఓబీ ద్వారా ప్రయాణించాలి. గోపాల్‌నగర్, కాల్వరీ టెంపుల్ ప్రాంతాల నుంచి మై హోమ్ మంగళా వెళ్లే వాహనాలు హఫీజ్‌పేట్ అండర్‌పాస్/ఆర్‌ఓబీ వద్ద కుడివైపు తిరిగి కొండాపూర్--ఆల్విన్ రోడ్ -- ప్రభుత్వ పాఠశాల యూ-టర్న్ -- హఫీజ్‌పేట్ ఆర్‌ఓబీ మీదుగా కొండాపూర్, రాఘవేంద్ర నగర్ వైపు వెళ్లాలి.ప్రజలు ట్రాఫిక్ మళ్లింపులను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పనుల కారణంగా కలిగే తాత్కాలిక అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు.



# ఓటరు జాబితా సవరణకు అంతా సహకరించాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పీర్లగూడెం మహేష్ గౌడ్



**కొత్తూర్ జులై 15 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు అంతా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పీర్లగూడెం మహేష్ గౌడ్ చెప్పారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బుధవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పీర్లగూడెం మహేష్ గౌడ్ హాజరై ఇంటింటా తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఓటర్లు ఫారాలను ఎలా నింపాలో తెలియజేస్తూ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనర్హులు ఎవరు ఓటరు జాబితాలో నమోదు కాకుండా అర్హులంతా నమోదయ్యేలా అర్హులు ఎవరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా సర్ ప్రక్రియ దోదపడుతుందన్నారు. ఫారాలను సేకరించడానికి బిఎల్వోలు ఇళ్లను సందర్శిస్తారని చెప్పారు.రెండు పారాలలో బిఎల్వో లు ఒక ఫారాన్ని ఓటర్ల వద్దే ఉంచి మరోపారాన్ని సేకరిస్తారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు రాజు, బండారి లక్ష్మీనారాయణ,చిట్కాల నారాయణ,చిట్కాల నరసింహ, బండారి శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి..!

కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాల రమేష్



**నందిగామ, జూలై 15 (ప్రజాజ్యోతి);** ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్హుడు పేరు ఓటరు జాబితాలో ఉండాలని అన్నారు. ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# చదువుకున్న బడికి తోడ్పాటు బీరువా బహుకరణ

బీరువా బహుకరించిన చంద్రకాంత్, ప్రవీణ్

ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ బడి



**యాచారం, జులై 15 (ప్రజాజ్యోతి):** మొండిగౌరెల్లిలో ప్రాథమికొన్నత పాఠశాలకు కట్టెల చంద్రకాంత్, గోడుకొండ్ల ప్రవీణ్ గార్లు బీరువాను బహుకరించారు రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ మాట్లాడుతూ స్కూల్ హెచ్ఎమ్ సుల్తాన స్కూల్ అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం గత ఏడాది చర్చించినట్లు చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండాలన్న ఆలోచనతో గత ఏడాది ఆగస్టులో దాత యాస ముత్యాలరెడ్డి సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్సులు, ఈ ఏడాది ఎస్ఎన్ఆర్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారని చెప్పారు. పాఠశాలలోని రికార్డులు, పాఠ్యపుస్తకాలు ఎలుకలు భద్రత లేకుండా చేస్తున్నాయని చెప్పడంతో చదువుకున్న పాఠశాలకు తమ వంతు తోడ్పాటు అందించాలన్న సంకల్పంతో బీరువాను అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం సుల్తానా, టీచర్లు. పలువురు యువకులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇవ్వండి:

కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుక్ మాంఢవియకు ఎమ్మెల్సీ కొమరయ్య వినతి





**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** బుధవారం హైదరాబాద్ తాజ్ కృష్ణలో కేంద్ర మంత్రి మన్సుక్ మాంఢవియ ని మర్యాపురకంగా కలిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని ఉమ్మడి మెదక్, నిజామాబాదు,ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో రూ. 51.50కోట్లతో ఖేలో ఇండియా పథకం కింద అంతర్జాతీయ స్థాయి క్రీడావసతులు అభివృద్ధి చేయాలనీ కోరుతూ వినతిపత్రం ఎమ్మెల్సీ కొమరయ్య వినతులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మనసుఖ్ మండవీయ ప్రత్తిపాదనలు పరిశీలించి ఆదిశగా చర్యలు తీసుకుంటామన్న కేంద్ర మంత్రి మండవీయకేంద్ర మంత్రి మాంఢవియాకు ఇచ్చిన ప్రతిపాదనల్లో ప్రస్థావించిన ప్రధాన అంశాలివే.. ఈ ప్రాజెక్టులు ఆయా ప్రాంతాల క్రీడా సామర్థ్యం, భౌగోళిక పరిస్థితులు, స్థానిక క్రీడా సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్తిపాదించాం ఎమ్మెల్సీ కోమరయ్య ఈ క్రీడా వసతుల అభివృద్ధి ద్వారా ఉత్తర తెలంగాణ అభివృద్ధితో పాటు గ్రామీణ,గిరిజన యువత క్రీడల్లో మరింతగా రాణించే అవకాశం ఉందని కేంద్ర మంత్రికి వివరించిన కొమరయ్య అంతేకాదు ఈ ప్రాజెక్ట్స్ పూర్తి చేసెందుకు అవసరమైన భూ కేటాంపులు, ఇతర అనుమతుల విషయంలో సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలు సానుకూలంగా ఉన్నట్లు తెలిపిన మల్క కొమరయ్య తెలిపారు.

# ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, నవతారెడ్డి



**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** బి.ఆర్.ఎస్ పార్టీ చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఇంచార్జి బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి,కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిధిగా పాల్గొని ఎస్ ఐ ఆర్ మీద బి ఎల్ ఏ కు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ రావు మాట్లాడుతూ... ప్రధానంగా ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని.ఎప్పటికప్పుడు బి.ఎల్.ఎ, బి.ఎల్.ఓ లకు అందుబాటులో ఉండి ఏదైనా సమస్య ఉంటే వాటిని సరి చేయాలని సూచించడం జరిగినది.మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల ఎవరైనా అందుబాటులో లేనప్పుడు వారి సమాచారం సేకరించి తిరిగి మళ్లీ బి.ఎల్.ఎ..బి.ఎల్.ఓ లకు వారి సమాచారం అందించి వారి ఓటును పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని,ఓటు ప్రతి ఒక్కరి పౌరుహక్కని. ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.ఆఫీసర్లు ఇంటికి వచ్చినప్పుడు ఏమైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే తెలుసుకుని వారు ఇచ్చిన దరఖాస్తు నింపి ఇవ్వాలని ఇవన్నీ కూడా దగ్గరుండి చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 24లోగా ఓటరు ఫారాలు సమర్పించాలి

- చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సూచన
- 65.30 శాతం ఫారాలే అందినట్లు వెల్లడి

**చేవెళ్ల, జూలై 15(ప్రజా జ్యోతి):**ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను ఈ నెల 24వ తేదీలోగా తప్పనిసరిగా సమర్పించాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) పార్థ సింహారెడ్డి కోరారు. ఇంటింటికీ బీఎల్వోలు ఫారాలను పంపిణీ చేసి సేకరిస్తున్నారని, ఇంకా సమర్పించని వారు ఆలస్యం చేయకుండా పూర్తి వివరాలతో అవసరమైన ధ్రువపత్రాలు జతచేసి అందించాలని సూచించారు. చేవెళ్ల డివిజన్ పరిధిలోని 53--చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతోందని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) తెలిపారు. ఇప్పటివరకు 65.30 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే అందాయని, మిగిలిన ఫారాలు గడువులోగా సమర్పిస్తే ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సకాలంలో పూర్తవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే అందిన ఫారాలను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలక్టోరల్ రోల్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆర్డీవో కార్యాలయం, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్పల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని, అక్కడ కూడా ఫారాలు సమర్పించవచ్చని వెల్లడించారు. ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని, గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించి ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా నమోదయ్యేలా సహకరించాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) పార్థసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంబి కృష్ణ యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి):** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎంబి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఆషాఢ మాసం మొదటి రోజు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని భక్తి విశ్వాసములతో దర్శించి,ఈ సంవత్సం రాష్ట్రమంతటా వర్షాలు పడాలని, యావత్ తెలంగాణ రాష్ట్ర సస్యశ్యామలములతో, తెలంగాణ ప్రజానీకం ఉద్యోగులు అధికారులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించెను.ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్,డి రవీందర్ యాదవ్, డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ఓటు హక్కు కోసం ఎస్ఐఆర్ నమోదు పూర్తి చేయండి

ప్రతి ఓటరు ఫారం సమర్పించాలి

కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సిములు



**చేవెళ్ల జూలై 15(ప్రజా జ్యోతి):** ఓటు హక్కు కొనసాగాలంటే దామరగిద్ద వార్డులోని ప్రతి ఓటరు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఫారాన్ని తప్పనిసరిగా పూర్తి చేసి సమర్పించాలని స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సిములు సూచించారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ దామరగిద్ద వార్డు కార్యాలయంలో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. ఫారం నింపడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వార్డు కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌వోలు అందుబాటులో ఉండి సహాయం చేస్తారని తెలిపారు. ప్రతి అర్హుడైన ఓటరు గడువులోగా ఫారం సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఓలు, బీఎల్‌వోలు భీంరాజ్, సుజాత, ఉపాధ్యాయులు ఆంజనేయులు, సునీత, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ లో ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు



**బాలానగర్, జూలై 15 (ప్రజా జ్యోతి) :** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, ప్రజా నాయకుడు బండి రమేష్ జన్మదిన వేడుకలను బుధవారం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కె. పుష్పారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, జిల్లా అధికార ప్రతినిధి మధుమోహన్ తదితరులు హాజరై కేక్ కట్ చేసి బండి రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, బండి రమేష్ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షులు రేణుక, సాయి భారతి, సుగుణ, ఊర్మిళ్ల, పద్మావతి, శ్వేతా, ఇందిరా, కూకట్ పల్లి కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, శ్రీకాంత్ గౌడ్, రవి ముదిరాజ్, దండు రవి గౌడ్, కుమార్, జల శివ, సత్యపాల్ రెడ్డి, రామ్మోహన్ రావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి - గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందశీగా పాల్గొని తమ ఓటు నమోదు చేసుకోవాలని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.మియాపూర్ డివిజన్ -- మక్త మహబూబ్‌పేట్‌లో "సర్ హెల్ప్ సెంటర్ ను ప్రారంనుంచి ప్రజలకు మరింత చేరువగా ఉండే లక్ష్యంతో ఈ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇక్కడ బూత్ లెవెల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్ ఐడీకి సంబంధించిన సేవలు, పేరు నమోదు, సవరణలు, చిరునామా మార్పు, ఇతర ఎన్నికల సేవలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించబడుతుందనీ, అధికారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్,జె.శ్రీను,దయానంద్, ముదిరాజ్,రాము,శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ కార్మికులకు మిరియాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ

మిరియాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిర్యాల ప్రీతం



**శేరిలింగంపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ చందానగర్ డివిజన్ పరిధిలోని.మిరియాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ కార్మికులకు ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్షాకాలంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో గొడుగులను అందజేశారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ...ఎండా వానా తేడా లేకుండా నగర పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న శానిటేషన్ కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. వారి సంక్షేమం కోసం మిరియాల చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల సుగుణ,మిరియాల యామిని పాల్గొని కార్మికులకు గొడుగులను పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని శానిటేషన్ కార్మికులు అభినందిస్తూ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పల్ గౌడ సోదరుల తేనీటి విందు

నూతన గౌడ సంఘం ఏర్పాటు పై చర్చ,

గౌడ సంఘం అభివృద్ధి పై తీసుకోవాల్సిన చర్యలు



**ఉప్పల్,జూలై15,(ప్రజా జ్యోతి):** ఉప్పల్ గౌడ సోదరులు అందరూ కలిసి బుధవారం ఉదయం 9:30 గంటలకు నోవా బ్యాంగిట్ హాల్ ఉప్పల్ చిలకనగర్లో తేనేటి విందు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నూతన గౌడ సంఘం ఏర్పాటు సంఘము యొక్క నామకరణ ప్రాథమిక సభ్యత్వం,గౌడ సోదరులందరూ తీర్మానించడం జరిగినది.గౌడ సోదరులందరూ ఐక్యంగా ఒకే మాట మీద ముందుకెళ్లాలని రాబోయే రోజులలో ఈ యొక్క సంఘం ఆధ్వర్యంలో తమ బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి మనకు కావాల్సిన సదుపాయాలన్నీ కూడా ప్రభుత్వం ద్వారా నెరవేర్చుకొనె క్రమంలో ప్రథమ భూమిక పోషించాలని సమావేశానికి వచ్చిన సభ్యులు అలాగే మన గౌడ సోదరీ సోదరీమణులకు ఎటువంటి ఆపద వచ్చిన అట్టి సమయంలో సంఘం తరపున ఆర్థిక సహకారం అందించాలని తెలపడం జరిగింది.ఇట్టి సమావేశానికి వందల సంఖ్యలో గౌడ సోదరులందరూ హాజరు కావడం జరిగింది.

# ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి నిరంతరం కృషి

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## మైలార్దేవుపల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ



**రాజేంద్రనగర్, జూలై 15 (ప్రజా జ్యోతి)** ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నూతనంగా చేపడుతున్న పలు మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, మరియు పార్కుల సుందరీకరణ పనుల పురోగతిని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హెచ్ఎండిఏ అధికారులను, కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌ను ప్రతి కాలనీని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యం అన్నారు. ప్రజలకు మెరుగైన నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసమే హెచ్ఎండిఏ ప్రత్యేక నిధులతో ఈ పనులకు శ్రీకారం చుట్టాంఅని, భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామన్నారు.కాలనీ వాసులు తమ దృష్టికి తెచ్చిన మరికొన్ని చిన్న తరహా సమస్యలను సైతం వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, హౌసింగ్ బోర్డ్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓం ఐం గ్లౌం వారాహ్యై నమః

## కాల భైరవ ఆలయంలో శ్రీ వారాహి గుప్త నవరాత్రి మహోత్సవాలు



**ఉప్పల్,జులై15,(ప్రజాజ్యోతి)** స్వయంభూ శ్రీ కాలభైరవ స్వామి ఆలయం, ఉప్పల్, హైదరాబాద్ నందు జూలై 15 (బుధవారం) నుండి జూలై 23 (గురువారం) వరకు శ్రీ వారాహి గుప్త నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడతున్నాయి.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు కార్యక్రమాలు ఉదయం 9:05 నుండి 9:35 వరకు సామూహిక అర్చన సాయంత్రం 5:05 నుండి 6:02 వరకు శ్రీ వారాహి హోమం సాయంత్రం 6:05 నుండి 7:10 వరకు కుంకుమార్చన సాయంత్రం 7:15 గంటలకు
మహా హారతి వైభవంగా నిర్వహించబడును. తొమ్మిదవ రోజు జూలై 23 (గురువారం) అమ్మవారికి వడిబియ్యం సమర్పణ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుంది ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదాన సేవ నిర్వహించ బడుతుంది ఉదయం మరియు సాయంత్రం భక్తులకు ప్రసాదం అందించబడును.అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వారాహి అమ్మవారి అనుగ్రహం, ఐశ్వర్యం సర్వాభీష్ట సిద్ధిని పొందగలరు. ప్రతి ఒక్కరూఈ పూజలో పాల్గొనాలని ఆలయ పూజారి రామకృష్ణారావు కన్నయ్య పంతులు తెలియజేశారు, ప్రథమ వారాహి మహోత్సవాలలో అన్న ప్రసాద వితరణ సేవా కార్యక్రమంలో పాల్గొన్న భాస్కర్ గౌడ్ సౌందర్య లకు ఆలయ కమిటీ అభినందనలు తెలియజేస్తూ పాల్గొన్న వారి కుటుంబ సభ్యులకు వారాహి అమ్మవారి అనుగ్రహం ఆయురారోగ్యాలతో వైశ్యులం శాంతును కలిగి ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని ఆలియా కమిటీ తెలియజేశారు వారిని ఆలయ పూజారి కన్నయ్య పంతులు శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్




**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ ట్రాఫిక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే దిశగా చేపడుతున్న చర్యలను సమీక్షించేందుకు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్,ఈ రోజు సైబరాబాద్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ తో పాటు మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.మొదటగా ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను పరిశీలించిన జాయింట్ సీపీ, అక్కడ నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ విధానం,ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు చేపడుతున్న కార్యక్రమాల గురించి ఇన్‌స్పెక్టర్ భరత్,ఎస్ఐ నర్సింహారెడ్డిలను అడిగి తెలుసుకున్నారు.శిక్షణా విధానంలో నాణ్యతను మరింత పెంపొందిస్తూ, ట్రాఫిక్ నియమాల పట్ల ప్రజల్లో బాధ్యతాయుతమైన దృక్పథం ఏర్పడేలా కౌన్సిలింగ్ కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.అనంతరం మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జాయింట్ సీపీ, స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.సిబ్బంది వివరాలు,ట్రాఫిక్ పాయింట్ల సంఖ్య, ప్రధాన కూడళ్లు, ముఖ్య రహదారులు,వీఐపీ మూమెంట్ జరిగే ప్రాంతాలు,అధిక రద్దీ ఉండే జంక్షన్లు, ట్రాఫిక్ నియంత్రణకు అమలు చేస్తున్న చర్యలపై ఎస్ హెచ్ ఓ ఆరె శ్రీధర్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ పరిస్థితులు,సవాళ్లు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ఎస్ హెచ్ ఓ వివరించారు.ఈ సందర్భంగా జాయింట్ సీపీ ట్రాఫిక్ నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు.రద్దీ ప్రాంతాల్లో ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు,ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సేవాభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-1) జి. హనుమంతరావు గారు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. చంద్రశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

# రామంతపూర్ హోమియోపతి హాస్పిటల్ లో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు

**ఉప్పల్,జులై15,(ప్రజాజ్యోతి)** రామంతపూర్ హోమియోపతి వైద్య కళాశాల యందు జె ఎస్ పి ఎస్ (డీకే జి హెచ్చెచ్) ఆసుపత్రిలో స్త్రీరోగ అవుట్పేషెంట్ విభాగంలో ఉమంగ్ హెల్త్ ఇన్నోవేషన్ ఆధ్వర్యంలో బ్రేస్ట్ క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది,పెరుగుతున్న క్యాన్సర్ వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి మూడవ బుధవారం ఉంటుందని ప్రిన్సిపాల్ డా.లింగరాజు అన్నారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.విజయ




డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. పార్థసారథి గైనకాలజీ విభాగాధిపతి డా. సౌజన్య, డా. నాగసురేఖ ఉమంగ్ హెల్త్ ఇన్నోవేషన్ సభ్యులు శ్రీనివాస్ సునీత పాల్గొన్నారు ఈ అవకాశాన్ని 25 మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారు

# బీజేపీ రథసారథి అనంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ
శుభాకాంక్షలు తెలిపిన పలువురు బీజేపీ నేతలు



**చేవెళ్ల జూలై 15(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ రథసారథి, యువ నాయకుడు మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్‌రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అనంతరం బంగారు మైసమ్మ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో అనంత్‌రెడ్డిని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వైభవ్ రెడ్డి తదితరులు హాజరై పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యువ నాయకుడిగా అనంత్‌రెడ్డి పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసేవలోనూ చురుకుగా పనిచేస్తున్నారని కొనియాడారు. జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని అభినందించారు. పార్టీని మరింత బలోపేతం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు బంగారు మైసమ్మ ను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, యువకులు, వార్డు ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల సంరక్షణ సాధ్యం

అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంతం శిరీష



**శామీర్ పేట్, జూలై 15,(ప్రజాజ్యోతి)** భూగర్భ జలాల సంరక్షణకు ఇంకుడు గుంతలు అత్యంత సమర్థవంతమైన మార్గమని అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంతం శిరీష కృష్ణా రెడ్డి పేర్కొన్నారు.జల్ శక్తి అభియాన్ క్యాచ్ ది రైన్ -- 2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం అలియాబాద్ మున్సిపాలిటీలో చేపడుతున్న వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షపు నీటిని వృథాగా వదిలేయకుండా భూమిలోకి ఇంకించేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలాల ద్వారా నీటిమట్టం పెరుగుతుందని తెలిపారు. దీంతో బోర్‌వెల్‌లలో నీటి లభ్యత మెరుగుపడి, తాగునీటి సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రజల్లో వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలు, వాల్ పెయింటింగ్స్, బ్యానర్లు, పోస్టర్లు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపడుతున్నామని వివరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు నీటి వనరుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఛైర్పర్సన్, వర్షపు నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. నీటిని కాపాడటం అంటే జీవనాన్ని కాపాడటమే" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి,అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబునాయుడు కలిసిన తెలంగాణ తెలుగు యువత నాయకులు బజారు హేమంత్ గౌడ్




**ఉప్పల్,జూలై15,(ప్రజాజ్యోతి)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విజయవాడ మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి, తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బలోపేతం, రాష్ట్రస్థాయి కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలు తెలంగాణ రాష్ట్ర కూటమి బలోపేతం గురించి వినతి పత్రం ఇచ్చిన ఉప్పల్ నియోజకవర్గ తెలుగు యువత నాయకులు బజారు హేమంత్ గౌడ్ టీం సభ్యులు.నారా చంద్రబాబు నాయుడు ఇచ్చినటువంటి వినతి పత్రానికి సానుకూలంగా స్పందించడం జరిగింది.

# ప్రజా కార్యక్రమాలతో బిజీగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

**అల్వాల్, జూలై 15 ప్రజా జ్యోతి** అల్వాల్ మచ్చ బొల్లారం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ బుధవారం డివిజన్ పరిధిలో నిర్వహించిన పలు ప్రజా, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రోజు కార్యక్రమాన్ని అల్వాల్ జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థినులను అభినందిస్తూ, వారి విద్యాభ్యాసం మరియు భవిష్యత్ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రీన్‌ల్యాండ్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు కాలనీలో పాదయాత్ర నిర్వహించి అంతర్గత రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అవసరమైన అనుమతులు పొందించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తామని రాజ్ జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు. తదుపరి లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) శిబిరాన్ని మండల తహసీల్దార్ (ఎంఆర్వో) రాములుతో కలిసి పరిశీలించారు. శిబిరంలో జరుగుతున్న కార్యకలాపాల పురోగతిని సమీక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం కృష్ణానగర్ కాలనీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ రహదారి ద్వారా స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వివిధ కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# హనీట్రాప్--నకిలీ పోలీసుల కిడ్నాప్ కేసు ఛేదన.. ఐదుగురు అరెస్టు

**రూ.18 లక్షల వసూళ్లు, బంగారం, నగదు దోపిడీ.. హర్యానా, చండీగఢ్‌లో అంతర్రాష్ట్ర ఆపరేషన్ నిర్వహించిన అల్వాల్ పోలీసులు**




**అల్వాల్ జూలై 15 ప్రజా జ్యోతి** అల్వాల్ మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ పోలీసులు హనీట్రాప్, నకిలీ పోలీసుల వేషధారణ, కిడ్నాప్, అక్రమ నిర్బంధం, దోపిడీ, బెదిరింపులు, ఆయుధాల అక్రమ వినియోగం వంటి పలు తీవ్రమైన నేరాలకు సంబంధించిన సంచలనాత్మక కేసును విజయవంతంగా ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి న్యాయస్థాన రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, వ్యాపారవేత్త గర్లపాటి వెంకట దుర్గ నాగేశ్వర సిద్ధార్థ (40)ను గత ఏడాది నవంబర్ 14న మచబొల్లారంలోని ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు వద్ద నకిలీ పోలీసులుగా నటించిన నిందితులు అడ్డగించి, విచారణ పేరుతో స్కార్పియో వాహనంలో అపహరించారు. అనంతరం తుపాకీతో బెదిరించి, దాడి చేసి సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు, డెల్ ల్యాప్‌టాప్, వన్‌ప్లస్ మొబైల్ ఫోన్‌ను దోచుకున్నారు.

అంతటితో ఆగకుండా బాధితుడి కుటుంబ సభ్యులను బెదిరించి రూ.18 లక్షలు బలవంతంగా వసూలు చేసిన నిందితులు, అనంతరం ఆంధ్రప్రదేశ్--ఒడిశా సరిహద్దులోని బెర్హంపూర్ అటవీ ప్రాంతంలో బాధితుడిని వదిలేసి పరారయ్యారు. దర్యాప్తులో వీసా ప్రాసెసింగ్ పేరుతో బాధితుడిని ప్రలోభపెట్టి, అతని వ్యక్తిగత వివరాలు, కదలికలను ప్రధాన నిందితులకు అందించిన తోటకూరి గోపీ కృష్ణ అలియాస్ గోపీ, చటారి మాధవి అలియాస్ మధు ప్రమేయం కూడా బయటపడింది. వీరిద్దరిని జూన్ 23న అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు నాగరాజు రఘు వర్మ ఇప్పటికే మరో కేసులో జగద్గిరిగుట్ట పోలీసుల అదుపులో ఉన్నట్లు వెల్లడించారు. కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా అల్వాల్ డీఐ కె. వీరబాబు, ఎస్ఐ చంద్రశేఖర్ నేతృత్వంలోని బృందం హర్యానా, చండీగఢ్ రాష్ట్రాల్లో అంతర్రాష్ట్ర ఆపరేషన్ నిర్వహించి పరారీలో ఉన్న సునీల్ ఫౌజీ అలియాస్ సునీల్ కుమార్, రింకు రికీ సంధు అలియాస్ రిక్కీ, రాజేష్ అలియాస్ సర్పంచ్ అలియాస్ జైవీర్ సింగ్‌లను అరెస్టు చేసింది. ఈ కేసులో భాగంగా పోలీసులు 3.5 తులాల బంగారు ఆభరణాలు, రూ.3.8 లక్షల నగదు, నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన దొంగిలించబడిన ఆస్తి స్వాధీనం, పరారీలో ఉన్న ఇతర నిందితుల అరెస్టు కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. మల్కాజిగిరి డిప్యూటీ పోలీస్ కమిషనర్ సి.హెచ్. శ్రీధర్, ఐపీఎస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ కె. రామ్‌కుమార్, బేగంపేట్ ఏసీపీ పి. గోపాల కృష్ణమూర్తి మార్గదర్శకత్వంలో కేసును ఛేదించినట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర సమన్వయంతో నిందితులను అరెస్టు చేసి, దొంగిలించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకున్న అల్వాల్ డీఐ కె. వీరబాబు, ఎస్ఐ చంద్రశేఖర్‌తో పాటు దర్యాప్తు బృందాన్ని డీసీపీ సి.హెచ్. శ్రీధర్ అభినందించారు.

# బండి రమేష్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్ల పంపిణీ

**ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**చైర్మన్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష**



**బాలానగర్, జూలై 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే నిజమైన జన్మదిన వేడుక అనే భావనతో ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, వారి చదువుకు ఉపయోగపడే విద్యా సామగ్రిని అందించారు. విద్యార్థులు కూడా ఈ సేవా కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న బండి రమేష్ నాయకత్వం రాష్ట్ర రాజకీయాల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా బండి రమేష్ గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాగే, బండి రమేష్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలను సాధించాలని, ఆయనకు భగవంతుడు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ కె. రాజు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ అహ్మద్, అజ్జు, శివాలయం ఆలయ చైర్మన్ నర్సింగ్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ మద్దూరి రాము, మద్దూరి సతీష్, కంచి రాజు, హమీద్, అసిఫ్ పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా జన్మదినాన్ని సార్థకం చేసుకోవడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడగా, విద్యార్థులకు అందించిన విద్యా సామగ్రి వారి విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఫతేనగర్ డివిజన్‌లో హర్షాతిరేక వాతావరణంలో జరిగింది.

# పూర్తిస్థాయి బ్యాంకు మేనేజర్ ను నియమించాలి

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**బదిలీపై వెళ్లిన మేనేజర్, ఇన్చార్జి మేనేజర్ సేవలు**

**మేనేజర్ లేక రుణాల మంజూరుకు అంతరాయం**

**అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్న ఇన్చార్జి మేనేజర్**

**మేనేజర్ ను నియమించకుంటే ధర్నాకు దిగుతాం**



**యాచారం, జులై 15 (ప్రజాజ్యోతి):** బ్యాంక్ మేనేజర్ బదిలీతో పర్మనెంట్ బ్యాంకు మేనేజర్ లేకపోవడంతో వినియోగదారులు సేవల నిమిత్తం ఇబ్బందులు పడుతున్నారని పిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య చెప్పారు. బుధవారం నంది వనపర్తి ఎస్బిఐ బ్యాంకు ను సందర్శించారు. జంగయ్య మాట్లాడుతూ బ్యాంకు మేనేజర్ బదిలీ అయ్యి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇన్చార్జి మేనేజర్ సేవలందిస్తున్నారని చెప్పారు. వినియోగదారుల సేవార్థమై క్రాప్ లోన్లు, గోల్డ్ లోన్లు, మహిళా సంఘాల రుణాలు మంజూరు అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయని అన్నారు. పూర్తిస్థాయి బ్యాంకు మేనేజర్ ను నియమించాలని ఇన్చార్జి మేనేజర్ ని కోరగా.. పూర్తిస్థాయి మేనేజర్ లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులు వాస్తవమని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. వారం రోజుల్లో పూర్తిస్థాయి మేనేజర్ను నియమించాలని లేదంటే ఇన్చార్జి మేనేజర్ కు పూర్తిస్థాయి బాధ్యతలు ఇవ్వాలన్నారు. సమస్య పరిష్కారం కాకుంటే వినియోగదారులను సమీకరించి బ్యాంకు ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని చెప్పారు.

# ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి: మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి,జూలై15.(ప్రజా జ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బోయిన్‌పల్లి భవానీనగర్--262 డివిజన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం బీఎల్‌వోలు, బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తల బాధ్యత అని అన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అవసరమైన పత్రాలు, దరఖాస్తులపై పూర్తి అవగాహన కల్పించి ప్రతి అర్హ ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వో అరుణ, బీఎల్ఏ సునంద, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

# బాపూజీనగర్‌లో చీరల పంపిణీ: జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి,జూలై 15.(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాపూజీనగర్ అపార్ట్‌మెంట్‌లో పనిచేసే వాచ్‌మెన్‌లు, నిరుపేద కుటుంబాలకు దుస్తులు, చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని లబ్ధిదారులకు దుస్తులు, చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో పొరపాట్లు లేకుండా చూడాలి

**నిజమైన ఓటర్లకు అన్యాయం జరగవద్దు**

**సిడి తాండ వార్డ్ సభ్యురాలు జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్**

**రెండు చోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు**



**కొత్తూర్ జులై 15 (ప్రజా జ్యోతి)** బిఎల్వోలు సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియ నమోదులో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సిడి తాండ వార్డ్ సభ్యురాలు జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్ సూచించారు. ఈ సందర్భంగా సిడి తాండ వార్డ్ సభ్యురాలు జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. సర్ పత్రాల నమోదును సమగ్రంగా పరిశీలించాలని, కొత్తగా ఫోటోలను అతికించాలని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ జాబితాలో పొరపాటులను సవరించడం, కొత్త ఓటర్ల నమోదు కోసం చేపట్టిన ఈ ప్రక్రియను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని ఆయన అన్నారు. అలా ఉంటే ఏడాది జైలు శిక్ష,జరిమానా పడుతుందని సిడి తాండ వార్డ్ సభ్యురాలు జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్ హెచ్చరించారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన నాయకులు



**తాండూరు జులై 15 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం జినుగుర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగా పిలుపుమేరకు ఈ నెల 7 నుండి జూలై 31 వరకు అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగల నిర్వహించాలని పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆవిర్భావ దినోత్సవం నుండి ఎన్నో విజయాలు సాధిస్తూ ఏబిసిడి వర్గీకరణ సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జినుగుర్తి గ్రామ సర్పంచ్ శరణ్,బి.దివాకర్ మాదిగ, దేవదాస్ మాదిగ, బి బాలప్ప మాదిగ, బి . గోవింద్, రాజేష్, రవి, భాస్కర్, మాణిక్యం, మోహన్,మొగులయ్య, ఎల్లప్ప, బాలప్ప, రాము, పి ప్రవీణ్,జర్నప్ప,అనంతప్ప తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు సన్మానం

వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకట్



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 15 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన వికారాబాద్ జిల్లా విద్యుత్ శాఖ అధికారులు కు హైదరాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి వెంకట ఆధ్వర్యంలో టీజీస్పడీసీల్ డి.ఈ సంజీవ ను మరియు పరిగి నియోజకవర్గ టీజీస్పడీసీల్ డి.ఓ వెంకట్ నాయుడు మరియు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూవజన ప్రధాన కార్యదర్శి కొత్తగడి ఈశ్వర్ చౌడాపూర్ మండలానికి విచ్చేసిన సందర్బంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి చాలువలతో చౌడాపూర్ మండల కేంద్రంలో వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చౌడాపూర్ మండల ఎ.ఈ మోతిలాల్ లైన్ మేన్ బండి లింగం పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరిస్తే నా కొడుకు బ్రతికేవాడు

-శ్రీనివాస్ వర్ధంతి వేడుకలలో తండ్రి ఆవేదన
-వాలీబాల్ క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ప్రభుత్వ చీఫ్ వీఫ్
-ద్విచక్ర వాహనాలకు శ్రీనివాస్ జ్ఞాపకార్థం హెల్మెట్ల పంపిణీ



**తాండూరు జులై 15 ప్రజా జ్యోతి:-** సరిగ్గా ఇదే రోజు 15 జులై 2022న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పి శ్రీనివాస్ నాలుగవ వర్ధంతి వేడుక బుధవారం రోజు తాండూరు మండలం జిన్గుర్తి గ్రామంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ రెడ్డి ల నేత్రుత్వంలో వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహించారు. మృతుడు శ్రీనివాస్ తండ్రి పి రాములుతో కలిసి ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా వాలీబాల్ క్రీడా పోటీలలో విజయం సాధించిన విజేతలకు నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు. అదేవిధంగా రాములు కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన నాటి జ్ఞాపకార్థం తన కొడుకే హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలతో ఉండేవాడని స్మరించుకుని గ్రామానికి చెందిన 50 మంది యువకులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఇకనుంచి ద్విచక్ర వాహనాలు నడిపే అందరు కూడ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, సర్ నియోజకవర్గం కన్వీనర్ కరణం పురుషోత్తం రావ్,గ్రామ సర్పంచ్ శరణ్, సిరిగిరి పేట్ సర్పంచ్ పరశురాం, మల్కాపూర్ సర్పంచ్ పండరి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ యంపిపి రామ లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, శామప్ప,యువ నాయకులు ప్రవీణ్ గుడ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు నర్సింలు,తదితరులు ఉన్నారు.

# బీసీల జోలికి వస్తే తరిమికొడుతాం: మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.

ఈశ్వరమ్మ యాదవ్ కు బీసీ నాయకుల సంఘీభావం.



రంగారెడ్డి జూలై 15 (ప్రజా జ్యోతి) బీసీ ల జోలికి వస్తే తరిమికొడతాం.... బీసీలను అవమానిస్తే పాతాళానికి తొక్కి పెడుతామని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బీసీ నాయకురాలిపై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీసీ సంఘాల నాయకులు భగ్గుమన్నారు. మూడు రోజులుగా బీసీ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఇందులో భాగంగా బుధవారం వివిధ పార్టీలకు చెందిన బీసీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎల్బీనగర్ లో ఉన్న ఈశ్వరమ్మను ఆమె నివాసంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... యాదగిరిగుట్ట దేవస్థానం సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ ను దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డిపై కేసు నమోదు చేయాలన్నారు. అగ్రకుల అహంకారంతో నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈశ్వరమ్మ ఒంటరిది కాదని... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు అంతా ఆమె వెంటే ఉన్నారన్నారు. బడుగు బలహీన వర్గాలు, అణగారిన వర్గాల జోలికి అగ్రవర్ణాల నాయకులు వస్తే మా తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ అనేకమంది మన్ననలు పొందిన ఈశ్వరమ్మను ఆమె వయసును చూడకుండా దుర్భాషలాడడం రెడ్డి కుల అహంకారం కాదా? అని ప్రశ్నించారు. ఈశ్వరమ్మ యాదవ్ మా అందరికి తల్లి లాంటిది... ఆమెను నోటికి వచ్చినట్లు తిడితే పాతాళానికి తొక్కి పెడుతామని హెచ్చరించారు. ప్రజా సేవా చేయాలనే సంకల్పంతో ఈశ్వరమ్మ చాలా సేవలు చేసిందని, ఆమెకు మీ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఒక నామినేటెడ్ పదవి ఇస్తే అదే పార్టీకి చెందిన అగ్రకుల నాయకుడు సహించలేక పోతంన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈశ్వరమ్మ యాదాద్రి బోర్డు మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన సంతోషం ముగియక ముందే ఫ్లెక్సీలో ఫొటో పెట్టలేదని కుల అహంకారంతో బీసీ కులాల మీద దాడి చేస్తారా? అని ప్రశ్నించారు. పదవులు ఎవరికి శాశ్వతం కాదు. ఇప్పటి నుండి బీసీ బిడ్డల మీద దౌర్జన్యాలు జరిగితే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటినుండి వెనుకబడిన కులస్తుల మీద దౌర్జన్యాలు జరిగితే బట్టలు ఉడదీసి కొడతామని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ఈశ్వరమ్మను కలిసి వారిలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# 10, 16వ వార్డుల్లో సైడ్ డ్రైయిన్ పనులు ప్రారంభం

ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి సమగ్ర అభివృద్ధి -- మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి, జూలై 15 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 10వ, 16వ వార్డుల్లో జరుగుతున్న సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులను పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి మరో పేరుగా నిలుస్తోందని, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లేష్, లచ్చుసెట్, శ్రీనివాస్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ హాజరు
నూతన కమిటీకి అభినందనలు తెలిపిన జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కొడంగల్ జులై 15 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించారు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా జి. హనుమంతు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా లోకేష్ రాథోడ్, కె. అంజిలయ్య, విమలమ్మ, హుస్సేనప్ప, నర్సింలు, బోయిని రాజు, ఆంజనేయులు, మంగమ్మ, అంజిలప్ప, నరసింహులు, నందన్, అనంతయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మాపై నమ్మకం ఉంచి నూతన జిల్లా కమిటీలోకి తీసుకున్న జిల్లా, రాష్ట్ర నాయకులకు నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన జిల్లా రైతు సంఘం కమిటీకి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అభినందనలు తెలిపారు. రైతు సమస్యలపై నిరంతరం నూతన కమిటీ అధ్యయనం చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ తెలిపారు.

# సర్ (సర్ ) ప్రక్రియపై గురువారం ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయంలో అవగాహన సదస్సు

**ఉప్పల్,జూలై15,(ప్రజాజ్యోతి)** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించేందుకు గురువారం ఉప్పల్ ఎమ్మార్వో (తహసీల్దార్) కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహన్ తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు విధానం, బీఎల్ఓలు మరియు బీఎల్ఏల బాధ్యతలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించనున్నారు.ఉప్పల్ పరిధిలోని 362 నుండి 407 వరకు ఉన్న అన్ని పోలింగ్ బూత్‌లకు చెందిన బీఎల్ఓలు, బీఎల్ఏలు, వివిధ రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు, ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన ప్రతినిధులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై అవగాహన పెంపొందించుకోవాలని తహసీల్దార్ పూల్ సింగ్ చౌహన్ విజ్ఞప్తి చేశారు.ప్రజలకు పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితాను అందించాలనే లక్ష్యంతో ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. అలాగే బీఎల్ఓలు, బీఎల్ఏలు తమ పరిధిలోని ఓటర్లకు అవసరమైన సమాచారం అందించి, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావాలంటే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, ఈ అవగాహన సదస్సు అందుకు ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# సరూర్‌నగర్ డివిజన్‌లో సర్ ప్రక్రియను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ సి. సుధాకర్



**రంగారెడ్డి జూలై 15 (ప్రజాజ్యోతి)** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) -- 2026 కార్యక్రమాన్ని సరూర్ నగర్ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ సి. సుధాకర్ బుధవారం సరూర్‌నగర్ డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఇంటింటి సర్వే, దరఖాస్తుల స్వీకరణ, నమోదు పనులు, హెల్ప్ డెస్క్‌ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అర్హులైన ప్రతి ఓటరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, వచ్చిన ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో సంబంధిత ఎన్నికల అధికారులు,ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు.



**రంగారెడ్డి జూలై 15 (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అభివృద్ధి పనులకు ఆకర్షితులై బడంగ్పేట్ సర్కిల్ మీర్పేట్ సంబంధించిన యువకులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్కల కామేష్ రెడ్డి అవినాష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి , మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు..ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ వెనకాల నడవలనే ఉద్దేశంతో అక్షయ్ గౌడ్, రాజు, కార్తీక్, మధు, ప్రణీత్, పల్లె కార్తిక్ గౌడ్, సూర్య చరణ్, వెంకీ, రోహిత్, ఎం ఆనంద్, గని, సాత్విక్, కార్తీక్, చరణ్, అఖిలేష్, విజయ్, శివ, రసూల్, చోటా, శివ, జగదీష్, ఆదిత్య, అన్వేష్, మందీప్, శ్రావణ్, దావీద్, శివ అందరు కూడా వారి వెనకాల ఉన్న టీంతో సహా బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. యువతకైనా, రైతులకైనా , మహిళల కైనా, తెలంగాణ రాష్ట్రానికైనా ఎవరికైనా కూడా కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరగడంతో కేటీఆర్ పాత్ర కీలకమని అన్నారు.. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగులను ఊడగొట్టి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాటిచ్చి, అధికారంలోకి రాగానే కేసీఆర్ గారు ఇచ్చిన నోటిఫికేషన్ల తోనే ఉద్యోగాలు నింపి వాటినే డబ్బా కొట్టుకుంటున్నాడని, నిజానికి వాళ్ళు ఇచ్చింది 10 వేలా ఉద్యోగాలే అన్నారు.ఫీజు రియంబర్స్ మెంట్ ఫండ్ రిలీస్ చేయకుండా కాలయాపన చేస్తూ ఈ పతకాన్ని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో దీప్ లాల్ చవాన్, బిరప్ప, సిద్దాల అంజయ్య, సునీతా బాల్రాజ్, మాధవి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాల్రాజ్, లక్ష్మణ్, లతా శేఖర్, చరణ్, సాయి, బిఆర్ఎస్వి స్టేట్ సెక్రటరీ షేర్ రామన్ తదితరులు పాల్గొన్నారు..

# రాజకీయ పార్టీలతో ఈఆర్ఓ సమీక్ష సమావేశం

## ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ, డిజిటలైజేషన్, ఏఎస్‌డీడీ ఓటర్ల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై చర్చ





పరిగి, జూలై 15 (ప్రజాజ్యోతి): పరిగి అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్ఓ వాసు చంద్ర ఆధ్వర్యంలో బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిగి తహసీల్దార్, ఏఈఆర్ఓ, మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై చర్చించారు. ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ, ఏఎస్‌డీడీ (ఆబ్సెంట్, షిఫ్టేడ్, డెడ్, డుబ్లికేట్) ఓటర్ల గుర్తింపు, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరాలు తెలియజేశారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఈఆర్ఓ వాసు చంద్ర సూచించారు. సమావేశంలో ప్రతినిధులు పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించగా అధికారులు వాటిపై స్పందించారు. 54-పరిగి ఏసీలో ఈఎఫ్ డిజిటైజేషన్ 61.82 శాతం పూర్తి 170,782 ఈఎఫ్‌లు డిజిటైజ్ -- అన్ని మండలాల్లో 100 శాతం పంపిణీ పూర్తి

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈఎఫ్ (ఎన్యుమరేషన్ ఫారాల) డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. బుధవారం సాయంత్రం 4 గంటల నాటికి మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌లలో 1,70,782 ఫారాలు డిజిటైజ్ చేయబడగా, ఇది 61.82 శాతంగా నమోదైంది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈఎఫ్‌ల పంపిణీ 100 శాతం పూర్తయింది. డిజిటైజేషన్‌లో పరిగి రూరల్ మండలం 72.13 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, మహమ్మదాబాద్ మండలం 54.11 శాతంతో చివరి స్థానంలో ఉంది.

మండలాల వారీగా డిజిటైజేషన్ శాతం ఇలా ఉంది: దోమ 63.78%, గండీడ్ 59.57%, మహమ్మదాబాద్ 54.11%, కుల్కచెర్ల 60.85%, చౌడాపూర్ 63.23%, పరిగి మున్సిపాలిటీ 54.56%, పరిగి రూరల్ 72.13%, పుదూర్ 64.33%.

ఈ కార్యక్రమం కోసం మొత్తం 305 మంది బీఎల్‌ఓలకు శిక్షణ అందించగా, వారందరూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 1,70,317 ఈఎఫ్‌లు బీఎల్‌ఓల ద్వారా ధృవీకరించబడగా, 96,626 ఫారాలు సక్రమంగా మ్యాపింగ్ చేయబడ్డాయి. అలాగే 69,054 ఫారాలు స్వయంగా మ్యాప్ చేయబడినట్లు నివేదికలో పేర్కొన్నారు. అధికారులు మిగిలిన ఈఎఫ్‌ల డిజిటైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులో ముగించాలని లక్ష్యంగా పనిచేస్తున్నారు.

# ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ లో ఓటు నమోదు చేసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్ జులై 15 ప్రజా జ్యోతి న్యూస్** :ఀబుధవారం కొడంగల్ మున్సిపల్ లోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఎస్ ఐ ఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24వ తేదీ లోపు ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ ఓ నమోదు చేసుకోవాలని లేనియెడల ఓటు హక్కును కోల్పోతారని అన్నారు. ప్రతి మండలములో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. బి ఎల్ ఏ లు ఓటర్లకు అందుబాటులో ఉంటూ పత్రాలో ఓటరు వివరాలు పొందుపరిచి ఓటు నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్, మే నెల నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం ఎల్ ని నో ప్రభావం ఉన్నది కరువు వస్తా ఉంది అని చెప్తున్నా పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగిందని రిజర్వాయర్లను మోటర్లు ఆన్ చేసి నింపాలని అనేకమార్లు చెప్పిన ప్రభుత్వం వినలేదన్నారు. ఎల్ నినో ప్రభావంతో కరువు వచ్చిందని తాగడానికి నీళ్లు దొరకని పరిస్థితి వచ్చింది అన్నారు. జూరాలలో నీరు లేని పరిస్థితి ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో మోటర్లు ఆన్ చేస్తే ఐదు రిజర్వాయర్లు నిండేవని చెప్పిన వినకుండా రెండు రోజుల క్రితం ఒక మోటర్ ఆన్ చేశారన్నారు. రైతులు, ప్రజల నుండి తిరుగుబాటు వస్తుందనే ఉద్దేశంతోనే ఒక్క మోటార్ ఆన్ చేశారన్నారు. గతం నుండి బీఆర్ఎస్ పార్టీ మోటర్లు ఆన్ చేయండి అని పోరాటం చేస్తున్న 9 మోటర్లు సిద్ధంగా ఉన్నాయని ఐదు రిజర్వాయర్లు పూర్తి అయ్యాయని వాటన్నింటినీ నింపుకుంటే కరువు రాకుండా శశ్యశ్యామలంగా ఉండేదన్నారు. కెసిఆర్ కు పేరు వస్తుందని ఉద్దేశంతోనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పక్కకు పెట్టాలని ఒకటే ఉద్దేశంతో పెట్టడంతో కరువు రావడంతో పాలమూరు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మోటార్లన్నీ ఆన్ చేసి రిజర్వాయర్లు నింపడంతో భూగర్భ జలాలు పెరగడంతో తాగడానికి అయినా ఇబ్బంది లేకుండా నీళ్ళు ఉండేదన్నారు. తీవ్రమైన కరువు వచ్చే ప్రమాదం ఉంది కావున రాష్ట్ర ప్రభుత్వం మోటర్లు ఆన్ చేయాలన్నారు. ముఖ్యమంత్రికి కొడంగల్, నాగర్ కర్నూల్ లో రెండు ఓట్లు ఉంటే ఎన్నికల కమిషన్ సామాన్యులపై ఎటువంటి చర్యలు తీసుకుంటుందో రాష్ట్ర ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, సీనియర్ నాయకులు, న్యాయవాది మధుసూదన్ రెడ్డి, ఎరన్ పల్లి శ్రీనివాస్, మల్లేష్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని

బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలధ్యక్షులు దుర్గంచెరువు మల్లేశం




**బంట్వారం జూలై 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బంట్వారం పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలధ్యక్షుడు దుర్గం చెరువు మల్లేశం మాట్లాడుతూ,,, ముఖ్యమంత్రి వాక్యాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపిస్తూ బిఎన్ఎస్ లోనీ సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గులాబీ రెడ్ పాలిటిక్స్..

**హైదరాబాద్ :** తెలంగాణలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని, ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ పార్టీ బ్లెడ్ పాలిటిక్స్(రక్త రాజకీయం) కు తెరదీసింది. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతుల రక్తం చవిచూస్తున్నారని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. సీఎంకు కావాలంటే తమ రక్తం ఇస్తామని, రైతులను ఆదుకోవాలని ఎక్స్ వేదికగా కామెంట్లు చేశారు.అనంతరం.. జూబ్లీహిల్స్‌లోని బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ విద్యార్థి, యువజన విభాగం కార్యకర్తలు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో పలువురు విద్యార్థులు రక్తం దానం చేశారు. అనంతరం.. ఈ రక్తాన్ని సచివాలయానికి తీసుకువెళ్లి.. సీఎం

# వర్షాల కోసం ముసిలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు






**పరిగి, జూలై 15 (ప్రజాజ్యోతి):**వికారాబాద్ జిల్లా పరిగి మండలం చిట్యాల గ్రామంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ గ్రామస్థులు వనదేవత ముసిలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామ సర్పంచి చింతగాళ్ల రాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు కలిసి ముసిలమ్మ తల్లికి వరద పాయసం సమర్పించి, బోనాలు నిర్వహించారు. అనంతరం అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి గ్రామానికి మంచి వర్షాలు కురవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, రైతుల పంటలు ఎండిపోకుండా సమృద్ధిగా వర్షాలు కురిసి వ్యవసాయం పుంజుకోవాలని ముసిలమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొడంగల్ టౌన్ లో ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక చొరవ తీసుకున్న టౌన్ ప్రెసిడెంట్ ఎస్ ఎస్ కె నయీమ్





**కొడంగల్ జులై 15 ప్రజాజ్యోతి న్యూస్ :** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కొడంగల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నయీమ్ ప్రత్యేక చొరవ తీసుకొని దాదాపు 70% పూర్తి చేశారు. ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడుతూ కొడంగల్ టౌన్ లో 18 సంవత్సరాలు పైబడి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించే ఉద్దేశంతో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఎస్ ఐ ఆర్ ఫార ములు నింపుతున్నామని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఓటర్లు అందరూ మీకు దగ్గరలో ఉన్న హెల్ప్ లైన్ సెంటర్ల దగ్గరికి వెళ్లి మీకు ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో సర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ , మార్కెట్ కమిటీ మెంబర్ ఆసిఫ్ ఖాన్ బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# చిలుక వాగు నిర్మాణానికి 30 కోట్ల నిధులు అవసరం

-డిప్యూటీ సియంను కలిసిన ఎమ్మెల్యే బీయంఆర్



తాండూరు జులై 15 ప్రజా జ్యోతి :-తాండూరు పట్టణ శివారులోని చిలుక వాగు నిర్మాణం కోసం మరో 30 కోట్ల నిధులు అవసరమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ను తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. దీంతో సానుకూలంగా స్పందించి న డిప్యూటీ సియం బట్టి విక్రమార్క తాండూర్ మున్సిపాల్ పరిధిలో నిర్మాణం దశలో ఉన్న చిలుకవాగు నిర్మాణం పనులకు గాను ఆర్థిక శాఖ ద్వారా అదనంగా రూ.30 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపిన విషయాన్ని డిప్యూటీ సియం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇందుకు సంబందించిన జీవోను కూడ త్వరలోనే విడుదల చేసేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు.అదేవిదంగా ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి, డిప్యూటీ సియం తో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే మంజూరైన ఆరు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు.ఎమ్మెల్యే చేసిన ప్రతిపాదనలకు ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే సబ్‌స్టేషన్ల పనులు ప్రారంభం కావడంతో పాటు చిలుకవాగు ప్రాజెక్టుకు సంబంధించిన అదనపు నిధులను కూడా విడుదల చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం

ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఐఆర్ ఫారాలు గడువులోగా సమర్పించాలి: మంచనపల్లి శ్రీనివాస్



**పరిగి, జూలై 15 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లాలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ సంఘాలు, యువజన సంఘాల నాయకులు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను విధిగా నింపి జూలై 24లోపు సమర్పించాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక నాయకుడు, జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత, పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచనపల్లి శ్రీనివాస్ కోరారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓటు హక్కును సామాజిక సమానత్వం, రాజకీయ సాధికారతకు ఆయుధంగా భావించారని ఆయన తెలిపారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకునేలా గ్రామాలు, వార్డులు, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన, ఉపాధ్యాయ, కార్మిక, రైతు సంఘాలు బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలతో సమన్వయం చేసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com